క్లుప్తంగా

అమరువీరుల స్థూపంపై పూలు తొలగింపు



నిజామాబాద్ సిటీ: నగరంలోని తెలంగాణ అమరవీరుల పార్కులో అమరవీరుల స్థూపంపై వాడిన పూలను మంగళవారం నగర పాలకవర్గ సిబ్బంది తొలగించారు. జూన్ 22న తెలంగాణ అమరులకు నివాళులు అర్పించేందుకు స్థూపాన్ని పూలతో అలంకరించి అలాగే వదిలేశారు. ఇవి మురిగిపోయి, దుర్వాసన వెదజల్లడంతో పార్కు సందర్శకులు, స్థానికులు ఇబ్బందులు పడ్డారు. దీంతో ఈ నెలా 1న సాక్షి దినపత్రికలో 'అమరవీరుల స్థూపంపై పట్టింపేది' అనే కథనం ప్రచురితం అయింది. కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి పూలను తొలగించారు. పరిసరాలను శుభ్రం చేశారు. సాక్షికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి ఎఫెక్ట్..

వైకుంఠధామం ఏర్పాటుకు తీర్మానం

డిచ్‌పల్లి: ఇటీవల కురిసిన భారీ వర్షానికి డిచ్‌పల్లి వైకుంఠధామం చుట్టూ చెరువు నీళ్లు చేరి నీటమునిగింది. దీనిపై జూలై 30న 'సాక్షి' దినపత్రికలో వచ్చిన 'నీట మునిగిన వైకుంఠధామం' అనే వార్తా కథనం ప్రచురితమైంది. కథనానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించారు. సర్పంచ్ కులాచారి సతీష్‌రావు అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి వైకుంఠధామాన్ని నడిపల్లి పంచాయతీ పరిధిలోనే మరోచోట ఏర్పాటు చేయాలని తీర్మానించారు. స్థలాన్ని పరిశీలించినట్లు, తీర్మానాన్ని ఉన్నతాధికారులకు పంపించినట్లు ఎంపీడీవో గోపిబాబు తెలిపారు.

ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు

సిరికొండ: మండలంలోని కొండాపూర్, తూంపల్లి గ్రామాల్లో వివిధ ఆలయాల నిర్మాణాలకు దేవాదాయ శాఖ ద్వారా రూ. ఒక కోటి ఐదు లక్షల నిధులు మంజూరైనట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు. ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని హైదరాబాద్‌లో మంగళవారం కలిశారు. నిధుల మంజూరు పత్రాలను మంత్రి, ఎమ్మెల్యే, గ్రామస్తులకు అందజేశారు. సర్పంచ్‌లు రమేష్, బాలమణి మల్లేష్, నాయకులు అబ్బాస్, నర్సయ్య, రాంచందర్, రాజగంగారం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కార్యకర్తలు కృషి చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విక్కీ యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని తొర్లికొండలో మంగళవారం యువజన కాంగ్రెస్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. నాయకులు చిన్నారెడ్డి, లక్ష్మణ్, వసంతరావు, నరేష్, వినోద్, పీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు



ఇందల్వాయి: మండలంలోని గన్నారం ఉన్నత పాఠశాలలో మంగళవారం డా.శీను నాయక్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు చేసి, మందులు, టూత్‌పేస్టులను అందించారు. సర్పంచ్ మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: నగరంలో మంగళవారం ఓబీసీ మహాసభల గోడప్రతులను మంగళవారం బీసీ సంక్షేమ సంఘ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ.. ఈ నెల 7న తిరుపతిలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. నాయకులు గంగాకిషన్, దేవేందర్, రవిందర్, శంకర్, శ్రీలత, సంజీవ్, బాలన్న, మహేష్ పాల్గొన్నారు.

కరపత్రాలు..

నిజామాబాద్ సిటీ: గాయత్రినగర్‌లో మంగళవారం విశ్వ గాయత్రీ వైదిక యజ్ఞ సమితి ఆధ్వర్యంలో శ్రావణ మాస ఇంటింటా యజ్ఞాల కరపత్రాలను సమితి సభ్యులు ఆవిష్కరించారు. సమితి అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరీ, ఉపాధ్యక్షుడు అంజయ్య పాల్గొన్నారు.

ఉద్యమకారులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం తెలంగాణ ఎరుకల హక్కుల పోరాట సాధన సమితి సభ్యులు మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉద్యమాలు చేసిన నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని సమితి రాష్ట్ర అధ్యక్షులు సాయికుమార్ పేర్కొన్నారు.

ఓటర్ల నమోదుపై అవగాహన ఉండాలి

- కమిషనర్ మంద మకరందు
- నగరంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



సిర్‌పూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు



నగరంలో రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న కమిషనర్ మకరందు

నిజామాబాద్‌నాగారం: నగర పరిధిలో ఓటర్ల నమోదుపై అన్ని రాజకీయ పార్టీలకు, నాయకులకు అవగాహన ఉండాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు పేర్కొన్నారు. నగరంలోని మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో మంగళవారం ఆయన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఓటర్ల నమోదు, పోలింగ్‌కేంద్రాలు, తదితర వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు గమనించాలన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఓటర్ల జాబితాను తయారు చేస్తామన్నారు.

వీవీ ప్యాట్లు, ఈవీఎంలపై అవగాహన

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్‌లో వీవీ ప్యాట్, ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం తహసీల్దార్ లత, సర్పంచ్ ముత్యంరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్దార్ లత మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ వీవీ ప్యాట్, ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం న్యాల్‌కల్ గ్రామంలో మొబైల్ వ్యాన్ ద్వారా ప్రజలకు వీవీ ప్యాట్, ఈవీఎంలపై అవగాహన కల్పించారు. న్యాల్‌కల్ సర్పంచ్ గంగాప్రసాద్, నాయకులు కన్నీరాం, నరేష్ నాయక్, డీటీ మునీరుద్దీన్, ఆర్‌ఐ రాజేశ్వర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



డిచ్‌పల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీడీ టేకేదార్ల సంఘం సభ్యులు



నగరంలో క్షీరాభిషేకం నిర్వహిస్తున్న అతిథి అధ్యాపకులు

డిచ్‌పల్లి: బీడీ టేకేదార్లకు నెలకు రూ.2016 జీవనభృతి ప్రకటించడంపై మండల బీడీ టేకేదార్ల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మండలకేంద్రంలో మంగళవారం వారు బీఆర్‌ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు రేగుంట ప్రకాష్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రి కేటీఆర్, ఆర్టీసీ చైర్మన్, బాజిరెడ్డి గోవర్ధన్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు నారాయణ, సాయన్న, నరేందర్, సాయినాథ్, రవీందర్, గిరి, సంతోష్, మురళి, శ్రీనివాస్, గంగాధర్, మారుతి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: తమకు ప్రభుత్వం ఆటో రెన్యూవల్ ఇచ్చినందుకు గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అతిథి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు వారు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు సంతోష్ కుమార్, గంగాధర్, మహేశ్, చంద్రిక, సవిత, భార్గవి ఉన్నారు.

ఘనంగా బోనాల జాతర



బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్‌లోని స్నేహ సొసైటీలో మంగళవారం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్ సిద్ధయ్య ఆధ్వర్యంలో మానసిక వికలాంగులు, అంధ విద్యార్థులతో కలిసి పండుగ నిర్వహించారు. సంప్రదాయ దుస్తులతో చిన్నారులు, టీచర్లు కలిసి మెలిసి పండుగను జరుపుకున్నారు. శివసత్తులు, జోగినీలు, మహిళలు ఊరేగింపుగా బంగారు మైసమ్మకాలనీలో మైసమ్మకు బోనాలు సమర్పించారు. ప్రాజెక్టు మేనేజర్ షస్తక్ మోహెజ్ అహ్మద్, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్‌ప్రిన్సిపాల్ రాజేశ్వరీ, మహిళ సెక్స్‌వర్కర్స్, సిబ్బంది, మానసిక, అంధ విద్యార్థులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



సిరికొండ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): సిరికొండ, మోపాల్ మండలాల్లోని పలు గ్రామాల్లో మంగళవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచులు యెన్నం రాజారెడ్డి, క్యాతం రవి, ఎంపీటీసీ రాజవ్వ, వార్డు సభ్యులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న ఆకుల పాపయ్య



మోపాల్‌లో మాట్లాడుతున్న యెండల

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ మండల కేంద్రాల్లో జీపీ కార్మికుల సమ్మె శిబిరాలను మంగళవారం ఆయన సందర్శించి, వారికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, జీపీ కార్మికులు పాల్గొన్నారు. అలాగే మోపాల్ మండలంలో జీపీ కార్మికుల సమ్మెకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మద్దతు తెలిపారు. జీపీ కార్మికులు, కారోబార్లను రెగ్యులర్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.

నగరంలో రౌండ్‌టేబుల్ సమావేశం



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో వైఫల్యాలు బయట పడుతాయనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం మీడియాను, విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థల లోనికి రానివ్వడంలేదన్నారు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యూలర్‌ను వెనక్కి తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆయా సంఘాల నాయకులు అనిల్, గణేష్, అంజలి, జైత్రం తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



సిరికొండ/ధర్పల్లి: పుట్టిన శిశువులకు తల్లిపాలే శ్రేయస్కరమని ఐసీడీఎస్ సిబ్బంది పేర్కొన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్లు ప్రియదర్శిని, బుజ్జి మాట్లాడుతూ.. ముర్రుపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యకరమన్నారు. తల్లి పాలు బిడ్డకు మంచి పోషకాలను అందిస్తాయన్నారు.

మద్నూర్ సీడీపీవోపై చర్యలు తీసుకోవాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: నారాయణపేట జిల్లా మద్దూర్ ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవోపై చర్యలు తీసుకోవాలనితెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయు జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం అదనపు కలెక్టర్ యాదగిరి, ఐసీడీఎస్ జిల్లా పీడీకి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం యూనియన్ నేతలు మాట్లాడుతూ.. మద్దూర్ ప్రాజెక్టులో టీచర్లపై సీడీపీవో వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు. సీడీపీవోపై చర్యలు తీసుకొని, టెర్మినేట్ చేసిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, మెమోలను వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. సంఘ ప్రతినిధులు స్వర్ణ, రమేష్‌బాబు, సునీత, సరిత పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలి



డిపో-1 ఎదుట మాట్లాడుతున్న ఓమయ్య

ఖలీల్‌వాడి: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంతోపాటు కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని ఏఐటీయూసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. నగరంలోని నిజామాబాద్ డిపో-1 ఎదుట మంగళవారం యూనియన్ నాయకులు మాట్లాడారు. ఆర్టీసీలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం వేసిన సబ్ కమిటీలో యూనియన్ నాయకులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. యూనియన్ నాయకులు ఓమయ్య, జీవీ చారి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం చక్రధర్‌తండాలో మంగళవారం గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ధర్పల్లి జెడ్పీటీసీ జగన్, బీఆర్‌ఎస్ నేతలు మధుకర్‌రావు, సాయిలు, సర్పంచులు హరిచంద్ నాయక్, అనూష, ఉపసర్పంచ్ తుకారాం రాథోడ్ పాల్గొన్నారు. అలాగే గొల్లగుట్టతండాలో నిర్వహించిన తీజ్ పండుగలో రూరల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి భూపతిరెడ్డి పాల్గొన్నారు. గిరిజనులు నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కళ్ల కలకపై అవగాహన

ఇందల్వాయి: ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య కార్యకర్తలకు కళ్ల కలకపై మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి శంకర్ అవగాహన సదస్సు నిర్వహించారు. కళ్ల కళక వచ్చిన బాధితులు కళ్లద్దాలు కచ్చితంగా వాడాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్లు అక్బర్‌ఆలీ, ఉమారాణి, సునీత తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

ఎస్సైకి సన్మానం..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రామును మంగళవారం స్థానిక నాయకులు సన్మానించారు. గోర్కంటి లింగం, గంగాప్రసాద్, ప్రతాప్‌సింగ్ ఉన్నారు.

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి ఎస్సై తిరుపతిని సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. జిల్లా ఇన్‌చార్జి ప్రసాద్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఆర్డీవోకు..

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్రకుమార్‌కు మంగళవారం జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చైర్మన్ మాయవార్ రాజేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌కు..

డిచ్‌పల్లి: నిజామాబాద్ పోస్టల్ సౌత్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్‌కు హైదరాబాద్ డివిజన్ సిస్టమ్ అడ్మిన్‌గా పదోన్నతి లభించింది. ఈసందర్భంగా మంగళవారం ఆయనను డిచ్‌పల్లి సబ్‌పోస్టాఫీస్ ఉద్యోగులు, సిబ్బంది సన్మానించారు.

సాఫ్ట్‌బాల్ క్రీడాపరికరాలు పంపిణీ

నిజామాబాద్‌నాగారం: జిల్లాకు చెందిన గుగూల్లోత్ మమత (సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి)కి మంగళవారం హైదరాబాద్‌లో క్రీడాపరికరాలను వసంత టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఏనుగు దయానంద్‌రెడ్డి అందజేశారు. జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శంకర్‌భవన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వాసవి క్లబ్ సభ్యులు విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణి చేశారు. క్లబ్ రీజనల్ చైర్మన్ గాదే సుదర్శన్ గుప్తా, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు తరగతులకు హాజరు కావాలి

నిజామాబాద్‌అర్బన్: డిగ్రీ విద్యార్థులు తప్పకుండా తరగతులకు హాజరుకావాలని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి, రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులకు మంగళవారం తరగతులు ప్రారంభమయ్యాయన్నారు.

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

ఖలీల్‌వాడి: మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందని ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు నీతా డిసౌజా పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం నీతా డిసౌజా, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావులను మాజీ మేయర్ సంజయ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు రక్షణ ఉంటుందనే విషయాన్ని యువతులకు వివరించాలని వారు ఆయనకు సూచించారు.

స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

ఖలీల్‌వాడి: నగరంలోని పూలాంగ్ చౌరస్తా వద్ద స్కూల్ బస్సుకు ప్రమాదం తప్పింది. వినాయక్ నగర్ నుంచి వస్తున్న స్కూల్ బస్సు పూలాంగ్ బ్రిడ్జి వద్ద ఆటో రావడంతో చాకచక్యంగా బస్సును తప్పించారు. బస్సులో ఉన్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని, ఆటో డ్రైవర్‌కు గాయాలైనట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు. ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

హరికిషన్ సింగ్ సూర్జిత్, కృష్ణమూర్తికి నివాళి

ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన హరికిషన్ సింగ్ సూర్జిత్ వర్ధంతి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కృష్ణమూర్తి వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అన్నాభావు సాఠే జయంతి

ఖలీల్‌వాడి: నగరంలోని గౌతమ్‌నగర్‌లో మంగళవారం బీఎల్‌పీ ఆధ్వర్యంలో అన్నాభావుసాఠే జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పూలమాలలు వేసి నివాళుర్పించారు. నాయకులు రాజు, కాంబ్లీ సాయి, కేశవ్, గంగాధర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న వారిపై కేసు నమోదు..

నిజామాబాద్ సిటీ: కంఠేశ్వర్ న్యూ హౌసింగ్‌బోర్డు కాలనీలో మంగళవారం ఓ ఇంట్లో పేకాడుతున్న 9మందిను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ మహేష్ తెలిపారు. వారి నుంచి రూ. 14,970, 9ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఇంటింటికీ టీడీపీ ప్రచారం

ఖలీల్‌వాడి: నగరంలోని 15, 16వ డివిజన్‌లోని మంగళవారం ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ అర్బన్ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవశ్యకతను వివరించారు. నాయకులు గంగాధర్, శంకర్, అశోక్, నర్సయ్య ఉన్నారు

'కళాశాల గుర్తింపు రద్దు చేయాలి'

నిజామాబాద్‌అర్బన్: నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నారాయణ జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, ఏఐఎస్‌బీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. నాయకులు రమావత్ లాల్‌సింగ్, మహేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పీవీ విగ్రహ ఆవిష్కరణ వాయిదా

నిజామాబాద్ సిటీ: నగరశివారు బోర్గాం(పీ) చౌరస్తాలో నేడు జరుగనున్న దేశ మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహరావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమ ముఖ్య అతిథులు అనివార్య కారణాలతో హాజరు కావటంతో లేదని, కార్యక్రమం వాయిదా వేశామన్నారు.

వైభవంగా శ్రీవారికి పల్లకీసేవ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో మంగళవారం మాస పౌర్ణమి పురస్కరించుకుని శ్రీవారికి పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు విష్ణునామ సంకీర్తన, గర్భిణులకు దివ్యౌషధం పంపిణీ చేశారు. ఆలయ ప్రధాన ధర్మకర్త ఇందూరు అన్నయ్య నర్సింహారెడ్డి, సభ్యులు రవీందర్ యాదవ్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, బండి సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న తొమ్మిదిమందికి మంగళవారం రూరల్ సీఐ వెంకటనారాయణ, ఎస్‌హెచ్‌ఓ మహేష్‌లు పోగొట్టుకున్న ఫోన్లను అప్పగించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	56,442	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	140	170	గాజరుగడ్డ	30	50
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	60	80	దోసకాయ	20	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	18	30
బీర్నిసుకాయ	100	130	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	30	60	చామగడ్డ	50	70
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	100	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	60	80			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 బ్రో (తెలుగు) - 10.40, 1.30, 4.30 7.20, 10.20

స్క్రీన్-2 రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ) -1.10, 4.20, 10.40 బేబి-2023 (తెలుగు) -7.30

స్క్రీన్-3 బేబి-2023(తెలుగు)-10.20,1.20, 4.30, 10.30 రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కహానీ(హిందీ)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 బ్రో(తెలుగు)-11.00,1.55,4.50 7.45,10.40

స్క్రీన్-2 బ్రో(తెలుగు)-10.00 12.55 3.50 6.45 9.40

స్క్రీన్-3 రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ)-9.25, 1.00,7.15,10.50 బార్బీ(ఇంగ్లీష్)-4.35

స్క్రీన్-4 బేబి(తెలుగు)-11.10 6.30 ఓపెన్ హైమర్(ఇంగ్లీష్)-2.40 10.00

దేవి బ్రో (తెలుగు)

నటరాజ్ స్లీమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు)

లలితామహల్ సామజవరగమన(తెలుగు)

విజయ్ బేబి